స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



బచ్చన్నపేట: పోచన్నపేటలో..



నర్మెట: రెడ్డివాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



దేవరుప్పుల: వరదనీటిలో బతుకమ్మలను వదిలిన మహిళలు



పూల పండుగ బతుకమ్మ

సాక్షి నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాల్లో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తంగేడు, గునుగు, చామంతి, బంతి తదితర తీరొక్క పూలతో బతుకమ్మను ఆకర్షణీయంగా పేర్చి మహిళలు, యువతులు ఉత్సాహంగా ఆడిపాడారు. సాయంత్రం పూట సామూహికంగా దేవాలయాలు, చెరువు కట్ట, గ్రామ కూడళ్ల వద్దకు బతుకమ్మలతో వెళ్లి సంబురాలు నిర్వహించారు. డీజే పాటలతో హోరెత్తించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వర్షం కురవడంతో మహిళలు కాస్త అసౌకర్యానికి గురయ్యారు. వర్షం తగ్గాక మళ్లీ ఆడిపాడారు.



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో..



జనగామ: శ్రీనగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జఫర్‌గఢ్: రామాలయం వద్ద..



జనగామ: 27వ వార్డులో..



జనగామ: శ్రీసాయి రెసిడెన్సి కాలనీలో..



లింగాలఘణపురంలో..



ఘన్‌పూర్ చెరువు కట్ట వద్ద ఆడుతున్న మహిళలు



కొడకండ్ల: గొడుగులు పట్టుకొని ఆడుతున్న మహిళలు



జఫర్‌గఢ్: వడ్డెగూడెం బొడ్రాయి వద్ద..



పాలకుర్తి టౌన్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బచ్చన్నపేట: కొడవటూర్‌లో..



చిల్పూరు: మల్కాపూర్‌లో..



జఫర్‌గఢ్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొడకండ్ల: నర్సింగాపురంలో బతుకమ్మలతో..



నర్మెట: బతుకమ్మలతో మహిళలు





బతుకమ్మలతో చిన్నారులు



గిరిజన సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మతో మాజీ కౌన్సిలర్ అనిత



పాలకుర్తి టౌన్: బతుకమ్మతో మహిళ



జనగామ: బతుకమ్మతో పోకల జమున



జనగామ: వీవర్స్ కాలనీ మార్కెట్ ఏరియాలో..



బచ్చన్నపేట: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తరిగొప్పుల: నర్సాపూర్‌లో..



దేవరుప్పుల: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భిక్షపతి, అధ్యక్షుడు

పాలకుర్తి టౌన్ : మండల కేంద్రంలో 18వ వార్షికోత్సవం మహాజన సభ సందర్భంగా ఆదివారం బాలాజీ పరపతి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుంకరి భిక్షపతి, ఉపాధ్యక్షుడిగా నంగునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా నోముల సతీష్, సహాయ కార్యదర్శిగా తాళ్లపల్లి రత్నాకర్, కోశాధికారిగా విశ్వనాథుల మోహనాచారి, గౌరవ అధ్యక్షుడిగా వీరమనేని వెంకటేశ్వరరావు, సభ్యులుగా అనుమలు వెంకట్‌రెడ్డి, కోదండ రామయ్య, సలేంద్ర శ్రీనివాస్, సోమన్నను ఎన్నుకున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



పాలకుర్తి టౌన్ : కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ, పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన స్థలంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రేపు ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

జనగామ రూరల్ : ఈనెల 23వ తేదీన నిర్వహించే ఉచిత ఆయుర్వేద మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆయుష్ అధికారి, డాక్టర్ మమత, వేద ఆయుర్వేద వెల్‌నెస్ సెంటర్ డాక్టర్ అంజిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సాయిరాం కన్వెన్షన్‌లో డిపార్ట్‌మెంట్ ఆయుష్ అలాగే వేద ఆయుర్వేద ఆస్పత్రి ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాలయేసు పూర్వవిద్యార్థికి ఎంబీబీఎస్ సీటు

స్నేహిత

దేవరుప్పుల : మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిషు మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి దయ్యాల స్నేహిత భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించినట్లు కరస్పాండెంట్ జేసురాజు తెలిపారు. యాదాద్రిభువనగిరి జిల్లా గుండాల మండలం గంగాపురం గ్రామానికి చెందిన దయ్యాల శ్రీనివాస్, శోభ కూతురు స్నేహిత బాలయేసులో పదో తరగతి 9.7 జీపీఏ, ఇంటర్ బైపీసీలో 989, నీట్‌లో 856 ర్యాంకు సాధించింది. సీటు సాధించడం పట్ల ఆదివారం యాజమాన్యం, ఉపాధ్యాయులు మదన్‌మోహన్, మహేష్,కృష్ణ, అనిత, మాధవి తదితరులు అభినందనలు తెలిపారు.

ఫ్లెక్సీల ఏర్పాటు



జఫర్‌గఢ్ : మండలంలోని తిమ్మంపేట శివారులో ప్రమాదకరంగా ఉన్న రోడ్డుపై బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన నాయకులు ఫ్లెక్సీలను ఆదివారం ఏర్పాటు చేశారు. నాగేష్‌గౌడ్ మాట్లాడుతూ.. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి జఫర్‌గఢ్ మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారి తిమ్మంపేట శివారులో రోడ్డు ధ్వంసమై ప్రమాదకరంగా మారిందన్నారు.బీజేపీ ఆధ్వర్యంలో ప్రమాదాలను నివారించేందుకు రోడ్డుకు ఇరువైపులా ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు. మహిళా మోర్చా నాయకురాలు ముస్కు స్వప్న, బూత్ అధ్యక్షుడు మండల ప్రవీణ్‌కుమార్, నర్సింగోజు స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం



చిల్పూరు : క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాపోటీల నిర్వాహకురాలు పాగాల సంజనారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాజవరం గ్రామంలో రాజవరం ప్రీమియర్ లీగ్ (ఆర్‌పీఎల్) సీజన్–2 దివంగత జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి స్మారక క్రికెట్ పోటీలు నిర్వహించారు. ముందుగా సంపత్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి మౌనం పాటించారు. ఇల్లందుల సుదర్శన్, బత్తుల ప్రభాకర్, పాగాల వెంకట్‌రెడ్డి, రంగు రవి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కార్డులు కొనసాగించాలి

● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య



సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న ఎల్లయ్య

బచ్చన్నపేట : భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని, 60 ఏళ్లు నిండిన వారికి పింఛన్ అందించాలని టీబీఎస్ఆర్‌కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ చిత్రపటాలకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్పెల్లి చంద్రం ఆదేశాల మేరకు పాలాభిషేకం చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు జేరిపోతుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షులు గందమల్ల కిష్టయ్య, జేరిపోతుల మల్లేశం, నాయకులు పర్వతాలు, అంజనేయులు, మల్లేష్, భాస్కర్, వెంకటయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

సాగునీటి కాల్వకు మరమ్మతు



నీరులేని ధర్మాపురం ఊర చెరువు

● ఊర చెరువు నిండితే గిరిజన రైతులకు ప్రయోజనం
● భూనిర్వాసితుడికి పరిహారం అందితే శాశ్వత పరిష్కారం



ధర్మాపురం ఊర చెరువులో సాగునీటి కాల్వకు మరమ్మతు చేయిస్తున్న రైతులు

దేవరుప్పుల : 'ఎవరో వస్తారని ఏదో చేస్తారని.. ఎదురు చూసి మోసపోకుమా.. నిజం మరిచి నిదురపోకుమా' అని మహాకవి శ్రీశ్రీ రచించిన పాటకు అనుగుణంగా పాలకవర్గాలపై ఆధారపడకుండా రైతులు భాగస్వామ్యంతో సాగునీటి కోసం మరమ్మతు పనులు చేపట్టడం సర్వత్రా చర్చంశానీయంగా మారింది. వివరాల్లోకెళ్తే.. మండలంలోని ధర్మాపురం రెవెన్యూ పరిధి లకావత్, పడమటి, సీత్యా, లక్ష్మణ్ తండా గ్రామాల గిరిజన రైతులు స్థానిక ఊర చెరువు జలకళతోనే ఏటా పంటలను సాగు చేసి శ్రమకు తగ్గ ఫలితంతో సఫలీకృతమవుతారు. ఈ క్రమంలోనే బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనూ అప్పటి మంత్రి దయాకర్‌రావు ప్రత్యేక చొరవతో కెనాల్ కాల్వ మరమ్మతులతో ఎట్టకేలకు ఏటా చెరువు నిండేది. గతేడాది సైతం ప్రస్తుత ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి సొంత ఖర్చులతో కెనాల్ కాల్వ మరమ్మతులు చేపట్టి సాగు కోసం నీటిని తరలించారు. కానీ ఈసారి వరుణుడి కరుణ, పాలకుల లోపం వెరసి సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. దీంతో చేసేది లేక గ్రామానికి చెందిన కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్లు అనంతోజ కృష్ణమూర్తి, గండిపెల్లి యాకయ్య, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు దేవరాజు, వెంకన్న, నూకల భిక్షం, రెడ్యానాయక్, అనిల్ తదితరుల భాగస్వామ్యంతో మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. మూడు రోజులుగా పాలకుర్తి మండలం శాతాపురం నుంచి మాదాపురం మీదుగా ధర్మాపురం వరకూ ఉన్న కెనాల్ కాల్వలో పొక్లెయినర్‌తో పేరుకుపోయిన చెత్తచెదారం, మట్టి, రాళ్లు తదితర వ్యర్థాలను తొలగిస్తున్నారు. దీంతో ధర్మాపురం ఊర చెరువుకు సాగునీటి సరఫరాకు మార్గం సుగమనం కానుంది. ఇదే కెనాల్ పరిధిలో లకావత్ తండాకు చెందిన ఓ రైతుకు భూనిర్వాసితుల కింద పరిహారం అందిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తోంది. ఈ ఊర చెరువు నిండితే గొలుసు కట్ట కాల్వ విధానంతో గుడి చెరువు, చింతకుంట చెరువులు నిండితే దేవరుప్పుల రైతులకు అత్యంత ప్రయోజనం చేకూరనుంది.

అన్నదానం



అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

జనగామ రూరల్ : పట్టణానికి చెందిన పుల్లూరి రవీంద్రనాథ్ జ్ఞాపకార్థం అతడి భార్య లక్ష్మి, కూతురు, కుమారులు అర్చన, అమర్‌నాథ్, మణికంఠ, స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదానం చేపట్టారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రతినిధులు వండ భీంరాజ్, కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



దేవరుప్పుల : మండల కేంద్రంలోని చౌరస్తా సమీపంలో శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇరుకుల శ్రీనివాస్, వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో పవిత్రమైందన్నారు. నాయకులు సంతోష్, బుక్క రామయ్య, బెలిదె నర్సయ్య, శ్రీరంగం నర్సయ్య, సందీప్, గజ్జి సోమయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సంతాపం

బచ్చన్నపేట : మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన మాజీ కారోబార్ గజ్జెల బాల్‌నారాయణ మృతి పట్ల తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సీఐకి సన్మానం

జనగామ : జనగామ పట్టణ సీఐ సత్యనారాయణ రెడ్డిని రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. సీఐని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.

మూడో వార్డులో సౌకర్యాలు కల్పించాలి



పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

జనగామ రూరల్ : బతుకమ్మ వేడుకల ప్రాంతాన్ని వార్డు మహిళలు, సీపీఎం నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాలాజీనగర్ మూడో వార్డు, పిండి గిర్ని కూడలి వద్ద ఎల్లమ్మ గుడి ఏరియా సెయింట్‌మేరీ స్కూల్, జీఎంఆర్ కాలనీ, ఏకశిల డిగ్రీ కాలేజ్, కోటి రత్న ఆస్పత్రి వెనక మహిళలు బతుకమ్మ ఆడుకునే విధంగా సౌకర్యాలు కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి కోరారు. ప్రవీణ్ కుమార్, బాలాజీ నగర్ వాసులు గుండు శ్రీనివాస్, బైరగోని సుజాత, పుష్పలత పాల్గొన్నారు.

ఇప్పగూడెంలో యూరియా పంపిణీ



యూరియా కోసం బారులుదీరిన రైతులు

స్టేషన్‌ఘన్‌పూర్ : ఒక్క బస్తా యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారు. ఆదివారం మండలంలోని ఇప్పగూడెం గ్రామ పంచాయతీ వద్ద పీఏసీఎస్ వారి ఆధ్వర్యంలో ఇప్పగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం, సముద్రాల, అక్కపెల్లిగూడెం తదితర గ్రామాల రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. మొత్తంగా 440 బస్తాల స్టాక్ రాగా ఏఓ చంద్రన్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య పర్యవేక్షణలో రైతులకు యూరియా పంపిణీ చేశారు.

దుర్గామాత ఉత్సవాలకు ముస్తాబు



చిల్పూరు: ముస్తాబైన ఆలయం



రఘునాథపల్లి: ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

చిల్పూరు : మండలంలోని మల్కాపూర్‌లో నేటినుంచి ప్రారంభమయ్యే దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా జయదుర్గామాత ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ఆర్‌జీ గ్రూపు ఆధ్వర్యంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

నేటినుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో నేటినుంచి అక్టోబర్ 2వ తేదీవరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ లగిశెట్టి భిక్షపతిబాలమణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం పుణ్యాహవచనం, గణపతి పూజ నవరాత్రి ఉత్సవ ప్రత్యేక పూజలు ఉంటాయని వివరించారు. ఉదయం, సాయంత్రం తీర్థప్రసాదం, శ్రీ రామదాసు భజన మండలిచే భజన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.

దుర్గామాత